ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్
1
RNI No: APTEL/2023/87888
మంగళవారం
14 అక్టోబర్ 2025

విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఓ మైలురాయి:మోదీకి సుందర్ పిచాయ్ ఫోన్

అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్): విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. గూగుల్ మధ్య చారిత్రక ఒప్పందం జరిగింది. ఈసందర్భంగా టెక్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్.. భారత ప్రధాని నరేంద్రమోదీతో ఫోన్లో మాట్లాడారు. తమ కంపెనీ తొలి ఏఐ హబ్ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ విషయాన్ని సుందర్ పిచాయ్ తన 'ఎక్స్' పోస్టో వెల్లడించారు.

"విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్కు సంబంధించిన ప్రణాళికలను పంచుకునేందుకు ప్రధాని మోదీతో మాట్లాడా. ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ హబ్ గిగావాట్ సామర్థ్యం ఉండే హైపర్ స్కేల్ డేటా సెంటర్, అంతర్జాతీయ సబ్సే గేట్వే, భారీస్థాయిలో ఇంధన మౌలిక సదుపాయాలు ఉండనున్నాయి. ఈ హబ్ అధునాతన సాంకేతికతను భారత్లో సంస్థలకు, వినియోగదారులకు అందించనున్నాం. కృత్రిమ మేధ ఆవిష్కరణలను మరింత వేగవంతం చేస్తాం" అని సుందర్ పిచాయ్ రాసుకొచ్చారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి. ఈ ఒప్పందం సందర్భంగా గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ మాట్లాడుతూ.. గ్లోబల్ కనెక్టివిటీ హబ్ విశాఖ మారనుందని తెలిపారు. విశాఖ నుంచి 12 దేశాలతో సబ్సే-కేబుల్ విధానం ద్వారా అనుసంధానం చేస్తామని చెప్పారు.

అప్పుడు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు గూగుల్:సీఎం చంద్రబాబు

దిల్లీ, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్): ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్ గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు."

ఆనాడు హైదరాబాద్కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.

ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్కు ధన్యవాదాలు. గూగుల్ డేటా సెంటర్ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజ :నిర్మలా సీతారామన్

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం

దిల్లీ, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్): తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్వర్డ్ సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది.

ఓటీటీలో 'వార్ 2' రికార్డు..

ఇండియాలోనే అత్యధిక వీక్షణలు సొంతం

సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్: స్పై యూనివర్స్లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంచైజీలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్లు నటించారు. కియారా అద్వాణీ కథానాయిక. ఆగస్టులో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన విషయం తెలిసిందే. అయితే, ఓటీటీలో మాత్రం రికార్డు స్థాయిలో వ్యూస్ను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమా నెట్ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్కు అందుబాటులోకి వచ్చింది. తాజాగా ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ అత్యధిక వీక్షణలు సొంతం చేసుకున్న చిత్రాల జాబితాలో 'వార్ 2' టాప్లో ఉన్నట్లు తెలిపింది. అక్టోబర్ 6 నుంచి అక్టోబర్ 12 వరకూ వచ్చిన వీక్షణల ఆధారంగా వెల్లడించినట్లు చెప్పింది. 'వార్ 2'కు అత్యధికంగా 3.5 మిలియన్ల వీక్షణలు వచ్చినట్లు ప్రకటించింది. దీంతో గతవారం ఇండియాలోనే ఎక్కువమంది చూసిన సినిమాగా వార్ 2' నిలిచింది. ఇక థియేటర్ లో వార్ 2, కూలీ ఒకేసారి విడుదలై పోటీపడ్డాయి. తాజాగా 'కూలీ' హిందీ వెర్షన్ కూడా గత వారం ఓటీటీలో విడుదలైంది. అయితే హిందీలో 'కూలీ'ని 'వార్ 2' అధిగమించింది. అక్టోబరు 9వ తేదీ నుంచి 'వార్ 2' హిందీ, తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి.

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

రిపబ్లిక్ స్పోర్ట్స్

విండీస్ పై రెండో టెస్టులో విజయం.. సిరీస్ క్లీన్ స్వీప్ చేసిన భారత్

వెస్టిండీస్ తో జరిగిన రెండో టెస్టులో భారత్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్ను 2-0తో క్లీన్స్వీప్ చేసింది. 121 పరుగుల లక్ష్యఛేదనలో 63/1తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన టీమ్ ఇండియా మరో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కేఎల్ రాహుల్ (58లిబీ 108 బంతుల్లో.. ఓవర్నైట్ స్కోరు 25) హాఫ్ సెంచరీతో మెరిశాడు. సాయి సుదర్శన్ (39బీ 76 బంతుల్లో) ఓవర్నైట్ స్కోరుకు మరో 9 పరుగులు జోడించి ఔటయ్యాడు. స్లిప్ షై హోప్ స్టన్నింగ్ క్యాచ్ (రోస్టన్ ఛేజ్ బౌలింగ్) అందుకోవడంతో సుదర్శన్ వెనుదిరిగాడు. శుభ్మన్ గిల్ (13, 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) కూడా ఛేజ్ బౌలింగ్ లోనే గ్రీవ్స్ చిక్కాడు. ధ్రువ్ జురెల్ (6లి) నాటౌట్గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ (8)ని వారికన్ నాలుగో రోజే ఔట్ చేసిన సంగతి తెలిసిందే.తొలి ఇన్నింగ్స్ లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. యశస్వి జైస్వాల్ (175), శుభ్మన్ గిల్ (129లి), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) అదరగొట్టారు. కుల్దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46) విజృంభించడంతో ఫస్ట్ ఇన్నింగ్స్లో విండీస్ 248 పరుగులకే కుప్పకూలి 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్ పడింది. రెండో ఇన్నింగ్స్ మాత్రం కరేబియన్ జట్టు గొప్పగా పోరాడింది. కాంప్ బెల్ (115), షై హోప్ (103) సెంచరీలకు తోడు జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించడంతో 390 పరుగులకు ఆలౌ టైంది.

వెస్టిండీస్ పై భారత్కు ఇది వరుసగా పదో టెస్టు సిరీస్ విజయం.
కుర్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా నిలిచారు.

ఆరోగ్యం

ఆరు రకాల చేపలు ఆరోగ్యానికి చాలా ప్రమాదం, పాదరసం ఎక్కువ అస్సలు తినకండి

కొన్ని రకాల చేపల్ని తినకూడదు. ఇవి ఆరోగ్యానికి మేలు చేయకపోగా.. హాని చేస్తాయి. ఆ చేపలేంటి, వాటిని ఎందుకు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.

చాలా మంది చేపల్ని ఇష్టంగా తింటారు. కొంతమందికి చేప లేనిదే ముద్దదిగదు. ఇక, ఆదివారం వచ్చిందంటే చాలు చాలా మంది చేపను ఓ పట్టు పడతారు. చేప పులుసు, చేప ఫ్రై, చేప బిర్యానీ ఇలా ఏ ఐటమ్ అయినా సరే తగ్గేదే లే అంటున్నారు. ఇక చేపలు తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ డి, విటమిన్ బి2, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, అయోడిన్, ప్రోటీన్లు మెండుగా ఉంటాయి. అయితే, కొన్ని రకాల చేపల్ని తినకూడదు. ఇవి ఆరోగ్యానికి మేలు చేయకపోగా.. హాని చేస్తాయి. ఆ చేపలేంటి, వాటిని ఎందుకు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.

మాకెరెల్

మాకెరెల్ సాధారణంగా ఒమేగా-3లకు మంచి మూలం. వీటిలో ఆరోగ్యకరమైన ఆహారంగా డైలీ డైట్లో భాగం చేసుకోవచ్చు. కానీ పసిఫిక్ మహాసముద్రంలో ప్రత్యేకంగా కనిపించే కింగ్ మాకెరెల్, అధిక మొత్తంలో పాదరసం కలిగి ఉంటుంది. పిల్లలు, గర్భిణులు వీటికి పూర్తిగా దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. వీటిని తినడం వల్ల కిడ్నీలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే వీటిని ఎక్కువ మోతాదులో తినకండి. తక్కువ మోతాదులో తింటే మంచిదంటున్నారు నిపుణులు.

ట్యూనా



మాకెరెల్ లానే ట్యూన్ ఫిష్ కూడా పాదరసం యొక్క వివిధ స్థాయిలను కలిగి ఉంటుంది. ఉదాహరణకు, బ్లూఫిన్, బిగ్ ఐ ట్యూనా స్టిక్ వంటి చేపలకు దూరంగా ఉండటం ఉత్తమం. అల్బాకోర్ ట్యూనాలో ఒమేగా-3లు ఎక్కువగా ఉంటాయి, అయితే మీరు దీన్ని వారానికి ఒకసారి కంటే ఎక్కువ తినకూడదు. ఈ విషయం ఎల్లోఫిన్కు కూడా వర్తిస్తుంది. క్యాన్డ్ లైట్ ట్యూనా ప్రోటీన్ యొక్క మంచి. అయితే దీనిని వారానికి రెండు సార్లు మించి తినకూడదు. ఎక్కువ తింటే మెదడు పనితీరు, నరాల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతేకాకుండా వీటిని కొన్నిసార్లు హార్మోన్లు, యాంటీ బయోటిక్స్తో ఇంజెక్ట్ చేస్తారు. ఇవి ఆరోగ్యానికి హానికరం.

తిలాపియా

అధిక గిరాకీ కారణంగా, తిలాపియా చేపల్ని విస్తృతంగా సాగు చేస్తున్నారు. ఇవి మార్కెట్లలో ఎక్కువగా లభిస్తుంటాయి. అయితే డిమాండ్ కారణంగా ఈ చేపలకు వాణిజ్య మేత లేదా కోడి వ్యర్థాలను అందిస్తారు. ఇవి ఆరోగ్యానికి మంచివి కావు. పెద్ద మొత్తంలో తిలాపియా తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్, ఆస్తమా వంటి ప్రమాదాల్ని పెంచుతుందని నివేదికలు సూచిస్తున్నాయి. తిలాపియాలో ప్రోటీన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. డైబ్యూటిల్టిన్ అనే రసాయనాన్ని కలిగి ఉంటుంది. ఇది కొందరిలో ఉబ్బసం, అలెర్జీలను ప్రేరేపిస్తుంది. అందుకే ఇలాంటి చేపల్ని ఎక్కువగా తినకండి.

బసా చేప

బసా చేప అనేది క్యాట్ ఫిష్ రకం. చాలా రెస్టారెంట్లలో వీటిని చేపల కూరలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నారు. అయితే బసా ఫిష్లో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచే హానికరమైన కొవ్వు ఆమ్లాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. శ్వాసకోశ సమస్యలు లేదా ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ చేపకు దూరంగా ఉండాలి.

సార్డిన్

ట్యూనా, మాకెరెల్ మాదిరిగానే, సార్డినెస్ సముద్రపు చేపలు. ఇవి అధిక మొత్తంలో పాదరసం కలిగి ఉంటాయి. ఇవి గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. వీటిని ఎక్కువ తింటే మెదడు ఆరోగ్యం దెబ్బ తినే ప్రమాదముంది. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఈ రకం చేపలకు దూరంగా ఉండాలి. నరాల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

క్యాట్ ఫిష్

ఇవి నీటిలో తింటే వేరు. మార్కెట్లో ఫిష్లు జాగ్రత్త. తరచుగా ఇంజెక్ట్ చేయబడతాయి, తీసుకోవడం హానికరం. డైరెక్ట్గా దొరికి అయితే దొరికే క్యాట్ కొనేటప్పుడు ఇవి హార్మోన్లతో వీటిని మార్కెట్ నుంచి పెద్ద సైజులో ఉన్న క్యాట్ ఫిష్ కొనుగోలు చేయకుండా ఉండటం మంచిది. వాటికి బదులు చిన్న సైజులో ఉన్న క్యాట్ ఫిష్లు బెస్ట్ ఆప్షన్. ఎందుకంటే ఇవి సన్నగా ఉండటం వల్ల ఆరోగ్యానికి సురక్షితమైనవి.

తినాల్సిన చేపలు

- సాల్మన్ చేప
- హిల్సా చేప
- ఇంగువ చేపలు లేదా ఆంకోవి
- ట్రౌట్ చేపలు
- ఈ చేపల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా లభిస్తాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. స్ట్రోక్, అల్జీమర్స్ వంటి వ్యాధుల ముప్పును తగ్గిస్తాయి. అందుకే డైట్లో ఇలాంటి చేపల్ని భాగం చేసుకోండి.

గమనిక

ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.